# 28 గ్రామపంచాయతీలు మున్సిపాల్టీల్లో విలీనం

## - ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 28 గ్రామపంచాయతీలను ఆయా సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం (జిఓ) ఆర్డినెన్స్ ఉత్తర్వులు జారీ చేసింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో 61 గ్రామపంచాయతీలు ఉండగ వీటిలో ఓఆర్ఆర్‌కు చేరువలో ఉన్న 28 గ్రామపంచాయతీలను ఆయా సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాల్టీలలో విలీనం అవుతున్న గ్రామపంచాయతీల వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ మున్సిపాల్టీలో పూడురు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాల్టీలో కీసర, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. నాగారం మున్సిపాల్టీలో బోగారం, గోదుమకుంట, కరీంగూడ, రాంపల్లి దాయర గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. పోచారం మున్సిపాల్టీలో వెంకటాపూర్, ప్రతాప సింగారం, కొర్రెముల, కాచవానిసింగారం, చౌదరిగూడ గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో అంకుషాపూర్, అవుషాపూర్, మాదారం, ఎదులాబాద్, ఘణపూర్, మర్పల్లి గూడ గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలో మునీరాబాద్, గౌడవెల్లి గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. తూంకుంట మున్సిపాల్టీలో బొమ్మరాసిపేట్, శామీర్‌పేట, బాబగూడ గ్రామపంచాయతీలు విలీనం అవుతున్నాయి. ఆయా గ్రామాలను విలీనం చేయటానికి వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ జారీ చేసింది. ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 61 గ్రామపంచాయతీలు కొనసాగుతుండగ ఇక 28 గ్రామపంచాయతీలు సమీప వివిధ మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కేవలం 33 గ్రామపంచాయతీలు మాత్రమే మిగిలాయి. జిల్లాలో మిగిలిన 33 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తుందా లేక మరీ వీటిని గ్రామపంచాయతీలుగా ప్రభుత్వం కొనసాగిస్తుందా లేక ఏమైనా మున్సిపాల్టీలు చేసే యోచన ఉందా అనేది రాజకీయ నాయకుల్లో, గ్రామాల ప్రజల్లో చర్చనీయాంశంగ మారింది. జిల్లాలో ఉన్న గ్రామీణ ప్రాంత ఐదు మండలాల్లో కీసర, ఘట్‌కేసర్ మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీలు పూర్తిగ మున్సిపాల్టీల్లో విలీనం అవుతున్నాయి. ఇక జిల్లాలోని శామీర్‌పేట మండలం, మూడుచింతలపల్లి మండలం, మేడ్చల్ మండలంలోని మొత్తం 33 గ్రామపంచాయతీలు మాత్రమే మిగిలినట్లు చెప్పవచ్చు. జిల్లాలోని మిగిలిన 33 గ్రామపంచాయతీలకు యధావిధిగా వాస్తవంగ వివిధ జిల్లాల గ్రామపంచాయతీలతో పాటు వీటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

### నేడు జిల్లా కలెక్టరేట్‌లో వార్తాలాప్ అంశంపై వర్క్‌షాపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం వార్తాలాప్ అంశంపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో భారత ప్రభుత్వం ద్వారా ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల కోసం వార్తాలాప్ అనే అంశంపై మీడియా వర్క్‌షాపును నిర్వహించటం జరుగుతుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. దీనికి ముఖ్య అథితిగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచ్చేస్తున్నట్లు, దీనిలో గౌరవ అథితిగా జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొంటున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు సైబర్ క్రైమ్స్, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. పత్రికా విలేకరులు దీనిలో పాల్గొనాలని కోరారు.



## రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

# మేడ్చల్ పెద్ద చెరువుకు చిన్న గండి

**మేడ్చల్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :** పేద్ద ఎత్తున కురిసిన వానలకు మేడ్చల్ పెద్ద చెరువు నిండి గత వారం రోజులుగా అలుగు పారుతున్నది. రెండు రోజులుగా వీపరీతంగా కురిసిన వర్షానికి చెరువు అలుగు పెద్ద ఎత్తున పారుతుండగా చెరువు కట్టకు చిన్నపాటి గండి పడింది. గమనించిన స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులు కట్ట వద్ద వెళ్లి పరిశీలించారు. వాహన దారులు, ప్రజలు అటువైపు వెళ్లకుండా బారీగేడ్లు ఏర్పాటు చేశారు.



మేడ్చల్ పెద్ద చెరువు కట్టపై ఏర్పడ్డ గుంతను పరిశీలిస్తున్న ప్రజలు

# ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు వేగంగా పూర్తి చేయాలి

## -భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**

జిల్లాలో చేపడుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపడుతున్న ఫ్లై ఓవర్ వే బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆర్అండ్‌బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....జిల్లాల కొనసాగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, రోడ్ల పనులను వేగవంతం చేస్తూ మూడు మసాలలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవలకు తావు నివ్వకుండా నాణ్యతను పాటించాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలు చేపడుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆమె అధికారులు ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా కాలినడక బాటల నిర్మాణ క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని ఆమె తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలో 96 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను కలెక్టర్‌తో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఇంచార్జీ అదనపు కలెక్టర్ సుధీర్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ వసంత నాయక్, ఇంచార్జీ ఇఇ శ్రీధర్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడి రాంరెడ్డి, పాల్గొన్నారు.



# శ్రీనిరంజన మఠంలో శ్రావణమాసం ముగింపు పూజలు

## -ధాన్యం, భక్తిభావంతో సంపూర్ణ ఆరోగ్యం

## -శ్రీనిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్దలింగ మహాస్వామి

**కొడంగల్, సెప్టెంబర్ 3ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీజగద్గురు నిరంజన మఠంలో వీరశైవ సంఘం సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తుల అద్వర్యంలో శ్రావణమాసం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం శ్రీనిరంజన మఠంలో బసవేశ్వరస్వామికి పురోహితులు మల్లిఖార్జునస్వామి, మహేష్ స్వామి, కుమారేశ్వర స్వామి, మఠం విజయ్‌కుమార్, గడ్డం చంద్రశేఖర్‌ల అద్వర్యంలో శాస్త్రోక్త మంత్రోచ్ఛరణలతో మహా రుద్రాభిశేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. గణపతి పూజ, సంకల్పం, రుద్రాభిషేకం, అర్చన కార్య క్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. త్రిదళం, బిల్వ పత్రాలతో శ్రీబసవేశ్వర స్వామికి శివ అష్టోత్తర శతనామావళి, బిల్వార్చన అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. శివాష్టకం, బిల్వాష్టకం, లింగాష్టకం, పంచాక్షరీ స్తోత్రం, దూప దీప నైవేద్యాలను సమర్పించారు. స్వామివారిని స్మరిస్తు ఖడ్గాలు వేస్తు వేడుకున్నారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసిద్దలింగ మహాస్వామి ప్రవచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిరోజు కొంత సమయం ధ్యానంతో భక్తి భావన అలవర్చుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీరశైవ లింగాయత్‌లు ప్రతిరోజు లింగ పూజ, ఆచార వ్యవహారాలను పాటిస్తూ భక్తిభావంతో మెలగాలని సూచించారు. భారతదేశ సాంస్రృతి సాం ప్రదాయాలకు నిలయమని, ప్రపంచ దేశాలు భారతదేశ సాంస్రృతి, సాంప్రదాయాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని, దీంతో దేశ ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. ధర్మం, అచారం, తత్వగుణాలను అలవర్చుకుంటు భగవంతుడిని ఆరాధించడంతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ధర్మాన్ని పాటిస్తూ దైవారాధన చేయడంతో సాధ్యం కానిది ఏదీ ఉండదని అన్నారు. అనంతరం శ్రావణమాసం నెల రోజుల పాటు మఠంలో సేవలందించిన వారికి మఠాధిపతులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, రెడ్డప్ప, పీఏసీఎస్ మాజీ అద్యక్షులు అంగడిరైచూర్ బస్వరాజ్, కొడంగల్ నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం అద్యక్షులు విజయవర్ధన్, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల సంఘం ప్రతినిధులు వీరసంగప్ప, నాగభూషణం, జగదీష్ స్వామి, జంగం శాంత్‌కుమార్, ప్రెస్ బస్వరాజ్, బీఆర్ విజయ్‌కుమార్, బాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు ప్రవచనాలు అందిస్తున్న పీఠాధిపతులు

# చెరువు, కుంటల్లో విల్లాలు

## -మామిడికుంట, జాలాది కుంటలో ఆక్రమణలు
## -అధికారుల తప్పిదాలు...అక్రమార్కుల అత్యాశ
## -తాగునీటి బావిని పూడ్చి సెప్టిక్‌ట్యాంక్ ఏర్పాటు
## -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



బఫర్‌జోన్‌లో నిర్మించిన విల్లాలను చూపిస్తున్న బక్కని నర్సింహులు

**షాద్‌నగర్ సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చేపట్టి స్వార్థ పరులు సొమ్ము చేసుకుంటున్నారని, ఇందుకు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సీఎస్‌కె విల్లాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి పట్టణ పరిధిలోని సీఎస్‌కె విల్లాస్, మామిడికుంట, జాలాది కుంట, బొబ్బిలి చెరువులను ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆయా చెరువు, కుంటల్లో ఉన్న ఆక్రమణలను చూసి ఘాటుగా స్పందించారు. సీఎస్‌కె విల్లా నిర్వాహకులు మామిడికుంట చెరువు బఫర్‌జోన్‌లో విల్లాల నిర్మాణాలు చేపట్టి సొమ్ము చేసుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. ఇరవై ఏళ్ళ నుండి ఫిరంగి కాలువ, ఆజం అలీఖాన్ తోట పురాతన మంచినీటి బావి కట్టడాల విషయంలో తాను పోరాడుతున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడం శోచనీయమన్నారు. దాదాపుగా 300 ఇళ్లకు అనుమతులు పొంది ఐదు నుండి ఆరు వందల విల్లాల నిర్మాణం చేపడుతున్న సీఎస్‌కె వెంచర్‌పై అధికారులు పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇక రికార్డుల్లో కనిపించే జాలాది కుంటను సీఎస్‌కె నిర్వాహకులు జాడలేకుండా చేశారని, రాబోయే తరాలకు ఇది పెను శాపంగా మారుతుందని ఆయన అన్నారు. షాద్‌నగర్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు వనపర్తి రాజధానిగా ఈ ప్రాంతం ఉన్నప్పుడే రాజా సవాయి వెంకట్‌రెడ్డి నిర్మించిన మంచినీటి బావిని సీఎస్‌కె నిర్వాహకులు పూడ్చివేసి సెప్టిక్‌ట్యాంకు నిర్మాణం చేశారన్నారు. గతంలో ఆజం అలాఖాన్ తోటలో ఉన్న చారిత్రక మంచినీటి బావి, కట్టడాలు వంటి వాటిపై ఢిల్లీ ఆర్కియాలజీ సర్వే డిపార్ట్‌మెంటుకు లేఖలు రాస్తే అధికారులు వచ్చి సర్వే చేసి చప్పుడు కాకుండా ఉన్నారన్నారు. మరోసారి ఈ విషయమై ఢిల్లీ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంటుతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. జాలాది కుంట, మామిడికుంట చెరువుల విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి చెరువు విస్తరణ, బఫర్‌జోన్‌ల పరిధి తేల్చడంతో పాటు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కుంటలు కబ్జాలకు గురైనందుకే వర్షపు నీరు గ్రామాలకు, పట్టణాలకు చేరుతుందని టీడీపీ అధికార ప్రతినిధులు ఎన్.దుర్గాప్రసాద్, డా॥ ఏ.ఎస్ ప్రసాద్‌లు అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ యంత్రాంగం వెంటనే మామిడికుంట, జాలాది కుంట చెరువులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల భూములపై సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధం ఆనంద్, సీనియర్ నేత కుమార్‌గౌడ్, కౌన్సిలర్ బచ్చలి నర్సింలు, నాగులపల్లి అనంతం, మేడిగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**

విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్ర, శిక్షా లోకం, భారత్‌దేకో, అలోకిత్ సంస్థలు పాల్గొని మండల రిసోర్స్ పర్సన్‌లు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని పాఠ్యంశాల బోధనతో పాటు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా మాట్లాడగలుగుతామనే విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. వారంలో రెండు రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యంపై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఆయన సూచించారు. బోధించే సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు పూర్తి పట్టు ఉన్నప్పుడే విద్యార్థులోని నైపుణ్యాన్ని ప్రదర్శింపజేయాలని కలెక్టర్ తెలిపారు. చిత్ర, సంభాషణతో పాటు వివిధ అంశాలతో పిల్లల్లో ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీష్‌లో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్ షాపు ఉపాధ్యాయులకు ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వర్క్‌షాప్ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతీ, నిర్వాహక ముఖ్యులు పవిత్ర, అభిజిత్‌లతో సంస్థల సభ్యులు, నిక్షిత్, మొహవిన్, యాన్సీ, ఎలిజిబెత్ పాల్గొన్నారు.

# మాకు బస్సు షెల్టర్ ఏర్పాటు చేయండి

## -ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న ప్రయాణీకులు



చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ వద్ద రోడ్డుపై నిలబడ్డ మహిళలు

**నందిగామ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ పక్కన బస్ షెల్టర్ ఏర్పాటే చేయాలని ప్రయాణీకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మొరపెట్టుకున్నారు. నిత్యం కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిపోయే రోగులకు, వైద్య సిబ్బందికి బస్ షెల్టర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గోడు వెళ్లబోసుకుంటున్నారు. వర్షానికి తడుస్తూ ఎండకు మండుతూ ... చలికి వణుకుతూ ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతూ నిరీక్షిస్తున్న పట్టించుకునే దిక్కే కరువైందని ప్రయాణీకులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది విచారం వెలిబుచ్చారు. వర్షం వస్తే తలదాచుకుందామన్న నిలువ చోటు లేదని వాపోయారు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# చెరువు స్థలంలో ప్రీకాస్టును తొలగించిన అధికారులు



ప్రీకాస్టు ప్రహరీ గోడను కూల్చుతున్న అధికారులు.

**కొందుర్గు, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ శివారులోని మల్లన్న చెరువు భూమిలో కొనుగోలుదారులు ఏర్పాటు చేసిన ప్రీకాస్టు ప్రహరీ గోడను అధికారులు మంగళవారం నాడు తొలగించారు. మహాదేవ్‌పూర్ రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 297లోని మల్లన్న చెరువు పరిధిలోని 22 గుంటల విస్తీర్ణం గల భూమిని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి కొనుగోలు చేసి రక్షణ గోడ ప్రీకాస్టు ప్రహరీ గోడను నిర్మించుకున్నారు. గత కొన్ని నెలల క్రితం గ్రామస్తులు నీటి పారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వే చేసిన అధికారులు ఆ భూమి చెరువు ఎఫ్ఎల్‌టీలోకి వస్తుందని ప్రీకాస్టు గోడను తొలగించాలని నోటీసులు ఇచ్చామని సంబంధితాధికారులు తెలిపారు. భూమి కొనుగోలుదారుకు విషయం చెప్పి మంగళవారం నాడు ఆ ప్రీకాస్టును తొలగించినట్లు నీటి పారుదల ఈఈ సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక పోలీసుల బందోబస్తు రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ శివకుమార్ ఆ శాఖ ఏఈఈ క్రాంతి, గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ సమాక్షంలో జేసీబీ యంత్రంతో తొలగించామని ఆయన చెప్పారు.

# కలెక్టర్ గౌతమ్ అంగన్‌వాడి కేంద్రాల తనిఖీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాలోని దుండిగల్, బహదుర్‌పల్లిలోని అంగన్‌వాడి కేంద్రాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తనిఖీలు చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని దుండిగల్, బహద్దూర్‌పల్లిలోని అంగన్‌వాడి కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ అంగన్‌వాడి కేంద్రాల్లో ఎంత మంది పిల్లలు ఉన్నారు. వారి ఎంత వయసు, బరువు ఉన్నారని అంగన్‌వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. బలహీనంగ ఉన్న పిల్లల బరువు చూసి పౌష్టికాహారంతో పాటు దగ్గరగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించాలని సూచించారు. పిల్లలకు అందించే ఆహారం, గుడ్లు కలెక్టర్ పరిశీలించారు. రుచికరమైన భోజనం అందించాలన్నారు. మెనూ చార్ట్ ప్రకారం పిల్లలకు పరిశుభ్రమైన భోజనం అందించాలని కలెక్టర్ సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులను ఆడుకుంటూ చదువుకుని నేర్చుకునేలా ఫజిల్ గేమ్స్, ఆటలు ఉండేలా చూడాలని కలెక్టర్ గౌతమ్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, సిడిపిఓ శారద, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అధికారుల దృశ్యం

# రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వాన్ని చేపట్టాలి

## -బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి



బిజెపి సభ్యత్వ నమోదు సన్నహక కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :** జిల్లాలో బిజెపి పార్టీ సభ్యత్వాన్ని రికార్డు స్థాయిలో చేపట్టాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డిఅన్నారు. మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస్ కళ్యాణ మండపంలో బిజెపి రూరల్ జిల్లా సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీపై నమ్మకంతో గత ఎంపీ ఎన్నికల్లో జిల్లాలో బిజెపి పార్టీకి అధిక శాతం ఓటర్లు మద్దతు ఓటు వేశారని తెలిపారు. మోర్చాల వారిగా కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి పార్టీ అభిమానులతో పార్టీ సభ్యత్వాని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ గోపాల్, మేడ్చల్ మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, అర్జున్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంట

## -సుమారు 50ఎకరాల్లో పంటకు నష్టం

## -ఆదుకోవాలంటున్న రైతులు



దెబ్బతిన్న పత్తి పంటను చూపిస్తున్న రైతు

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలు దెబ్బతిన్నాయి. షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ, సీతారాంపూర్, షాబాద్ తదితర గ్రామాల పరిధిలో సుమారు 50ఎకరాల పత్తి పంట వర్షానికి, నీరు ఎక్కువై నిద్రావస్తకు చేరుకుంటుంది. మల్లారెడ్డిగూడం గ్రామానికి చెందిన రాపోల్ బాల్‌రాజ్, అమీర్‌పేట్ రాఘవరెడ్డి, సత్యనారాయణ, బుర్ర రాజు, మందుల వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, ఒగ్గు బాలరాజ్, బీమయ్య తదితర రైతుల పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంటలకు నీటి శాతం ఎక్కువై నిద్రావస్థలకు చేరుకోవడంతో, చెట్టు నిట్టనిలువున వాడిపోయి. ఎండిపోతుంది. ఇప్పటికే పత్తి పంట సాగు కోసం ఎకరాకు సుమారు రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నారు.


# విద్యుత్ వైర్లు తెగి పడి గేదెలు మృతి

## - రెండు లక్షల రూపాయల నష్టం

## - రైతు మర్యాల స్వామి ఆవేదన

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

సంపన్‌బోల్ గ్రామానికి చెందిన మర్యాల స్వామికి చెందిన రెండు గేదెలు (బర్రెలు) విద్యుత్ వైర్లు తెగి కింద పడి ఉండటంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఆ రెండు గేదెలు మృతిచెందాయి. మంగళవారం మూడుచింతపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సంపన్‌బోల్ గ్రామానికి చెందిన మర్యాల స్వామి రెండు గేదెలు (బర్రెలు) మేత కోసం వెళ్లగా విద్యుత్ వైర్లు తెగి ఉండి గేదెలకు తగిలి ఆ రెండు గేదెలు మృతిచెందినట్లు బాధిత రైతు మర్యాల స్వామి పేర్కొన్నారు. ఇటీవలనే సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి రెండు గేదెలను కొనుగోలు చేయటం జరిగిందని అన్నారు. జగ్గంగూడ చౌరస్తా సమీపంలో విద్యుత్ వైర్లు తెగి ఉండి కింద పడి వాటికి తగిలి విద్యుత్ షాక్ ఏర్పడి రెండు గేదెలు మృత్యువాతపడినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని ఈ విషయంపై శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు, విద్యుత్ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. బాధిత రైతు మర్యాల స్వామికి ప్రభుత్వం సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆర్థికంగ ఆదుకోవాలని జగ్గంగూడ మాజీ ఎంపిటిసి సభ్యుడు ఇర్రి రవీందర్‌రెడ్డి, మజీద్‌పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచు తుంకి బిక్షపతిలు కోరారు. లక్షల రూపాయలు పెట్టి జీవనోపాధి కోసం గేదెలు కొనుగోలు చేస్తే విద్యుత్‌షాక్‌తో అవి మృతిచెందినట్లు తెలిపారు. బాధిత దళిత పేద రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



సంపన్‌బోల్ గ్రామ మర్యాల స్వామికి చెందిన రెండు గేదెలు విద్యుత్ వైర్లు కింద పడి ఉండి విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### కొత్తూర్ ఎలక్ట్రికల్ ఏఈ సాయికృష్ణ

**కొత్తూర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త):** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకుఎస్బీ కాలనీ, కుమ్మరిగూడ, స్టేషన్ తిమ్మాపూర్, ఫాతిమా పూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయికృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

## కోట మైసమ్మ ఆలయంలో హోమం భక్తులకు అన్నదానం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 03) :** అమావాస్యను పురస్కరించుకొని రైతుకాలనీలోని కోట మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి దంపతులు మంగళవారం ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పల్లకీసేవలో పాల్గొన్నారు. అనంతరం దంపతులిద్దరు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ దైనందిత జీవితంలో ఆధ్యాత్మికత, సేవా గుణం కలిగి ఉండాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ పూజా కార్యకమంలో ఆయన కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, బుచ్చన్న, శుక్రవర్ధన్ రెడ్డి, మల్లేష్‌తో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధితులను తక్షణమే ఆదుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ శ్రీను నాయక్

**షాద్‌నగర్ రూరల్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 03) :** గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులు ఒకవైపు, పంట నష్టపోయిన రైతాంగం మరోవైపు ఉన్నారని తక్షణమే బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని తెలంగా వ్యవసాయ కార్మిక సంఘం అసెంబ్లీ కన్వీనర్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం కడియాలకుంట తండాలో మంగళవారం వర్షానికి కూలిన సేవ్యానాయక్ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ వర్షానికి ఇంటి వెనక భాగం మొత్తం కూలిపోయిందని ప్రభుత్వం సేవ్యానాయక్‌కు డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి తండాలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాల తాకిడికి దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే నీటి వనరులకు సంబంధించిన చెరువుల, కుంటల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా రుణమాఫీ సర్వే

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రూ. 2లక్షల రుణమాఫీ పథకంలో అర్హత ఉండి లబ్ది పొందలేకపోయిన రైతుల వివరాలను వ్యవసాయాధికారులు గ్రామాలలో పర్యటించి సేకరిస్తున్నారు. వారి నుండి కుటుంబ నిర్ధారణ వివరాలు, ప్రయోజనం పొందలేకపోయిన కారాణాలను తెలుసుకుని ఎదురవుతున్న ఇబ్బందులను సరి చేస్తున్నారు. నేరుగా రైతులను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకుని వివరాలు సేకరిస్తున్నారు. కాగా మంగళవారం మండల పరిధిలోని మేడిగడ్డ, శంకర్‌కొండతండాలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నిర్ధారణ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓ ప్రభావతి, నికిత, భూదేవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ వికాసం

### -షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 03) :** విద్యతోనే సమాజంవికసిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న స్వీపర్, వాచ్‌మెన్‌లకు ఏడాదికి సంబంధించి ఎమ్మెల్యే తన వేతనం నుండి 72 వేల రూపాయల చెక్కులను కళాశాల ప్రిన్సిపల్ మంజుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల కోసం ఒక నూతన కంప్యూటర్‌ను ఎమ్మెల్యే సొంతంగా అందజేశారు. అదేవిధంగా కళాశాలకు ఒక లక్ష రూపాయలతో తాగునీటి సౌకర్యం నిమిత్తం ఆర్వో ప్లాంటు మరమ్మతు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో ప్రతి ఒక్కరు మెలిగిన నాడే సమాజం బాగు పడుతుందని సూచించారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద గ్రామస్థులు, కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే శంకర్, బక్కని నర్సింహులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గుప్త, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్యామ్, ర్యాకల మల్లేష్, బబ్లూ, షబ్బీర్, కళాశాల ప్రిన్సిపల్ మంజుల, లెక్చరర్లు ప్రశాంత్, శ్రీశైలంతో పాటు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నేత రఘు, కుమార్‌గౌడ్, చంద్రశేఖర్, సింగారం సుదర్శన్, ముబారక్ అలీఖాన్, పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన హిమాయత్‌నగర్ గ్రామస్థుడు

**మొయినాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** గత ఐదురోజులుగా కురుస్తున్న వర్షాలకు హిమాయత్‌నగర్ రోడ్డు గుంతలు పడి ప్రాయాణికులకు తీవ్ర ఇబ్బందులు అయితున్న సంబందిత అధికారులు తొంగిచూడలేదు, దింతో నిత్యం ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు చలించి మొయినా మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన యువకుడు బీసా మహేందర్ ముదిరాజ్ తానేస్వయంగా రోడ్లపై గొతులను పూడ్చి మానవత్వన్ని చాటుకున్నారు, హిమాయత్‌నగర్ చౌరస్తానుండి చిల్కూర్, రెడ్డిపల్లి, బాలాజిటెంపుల్, శంకర్‌పల్లి వెల్లేటువంటి ప్రధాన రోడ్డు, గత కొన్ని రోజులుగా చిన్న చిన్నగా ఉన్నటువంటి గుంతలు వర్షాలకు ఇంకా పెద్దపెద్దగా పగిలి నిత్యం ప్రాయాణించేటువంటి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు, అధికారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మహేష్ ముధిరాజ్ తనే స్వయంగా మట్టి తెప్పించి గుంతలను పూడ్చిచేశారు,

# ఆమనగల్లు మీదుగా ఆర్ఆర్ఆర్ సర్వే




మేడిగడ్డ తండా పంచాయతీ పరిధి గుడితండాలో వేసిన సర్వే గుర్తులు

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం పనులు ఊపందుకున్నట్లు తెలుస్తుంది. చాలారోజుల నుండి నాన్చుడు ధోరణిలో కనిపించిన ఆర్ఆర్ఆర్ చర్యలలో కదలికవచ్చినట్లు కనిపిస్తుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణంను ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించిన విషయం తెలిసిందే. కాగా దక్షిణభాగంలోని ఆర్ఆర్ఆర్ నిర్మాణం ఆమనగల్లు ప్రాంతం మీదుగా వెళ్ళుతుందనగా, గతంలో ఇందుకోసం విఠాయిపల్లి గ్రామ శివారులో ఆమనగల్లు వైపు సర్వేలు చేసినట్లు వార్తలు ఉన్నాయి. దీంతో విఠాయిపల్లి మీదుగా ఆర్ఆర్ఆర్ నిర్మాణమంటూ బలంగా ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ నిర్మాణం ప్రతిష్టాత్మకంగా తీసుకుందనే వాదన వినిపిస్తుండడంతో దానికి సంబంధించిన చర్యలు కూడా మరింత బలాన్ని ఇస్తున్నాయి. త్వరలోనే ఆర్ఆర్ఆర్ నిర్మాణపు చర్యలు ఊపందుకునే పరిస్థితి కనిపిస్తుంది. కాగా ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో కొంత మార్పు చోటుచేసుకుంటుందనే వార్తలు కనిపిస్తుంది. గతంలో సర్వే చేసిన విఠాయిపల్లి ప్రాంతం కాకుండా ఈసారి మండలం పరిధిలోని మేడిగడ్డ పంచాయతీ పరిధిలోని గుడితండా వద్ద కొత్తగా సర్వే మార్కింగ్ వేశారు. మాడ్గుల మండలం అప్పరెడ్డిపల్లి, ఆమనగల్లు మండలం సింగంపల్లి, మాలేపల్లి, దయ్యాలబోడు, గుడితండా, సంకటోనిపల్లి, మీదుగా తలకొండపల్లి మండలం ఖానాపూర్ మీదుగా సర్వే సంస్థలు మార్కింగ్ వేశాయి. ప్రస్తుతం ఇదే టాక్ ఆఫ్ టౌన్‌గా మారిపోయింది. ఎవ్వరి నోట విన్నా ఆర్ఆర్ఆర్ నూతన సర్వే మార్కింగ్ గురించి మాటలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది మార్కింగ్ ప్రాంతానికి వెళ్ళి ఫోటోలు దిగి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ రాకతో ఆమనగల్లు దశ పూర్తిగా మారుతుందనే వాదన మరోవైపు బలంగా వినిపిస్తుంది.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు - ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్

**బొంరాస్‌పేట్, జూన్3, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ అధ్వర్యంలో వివిధ రాజకీయపార్టీల నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులతో పోలీస్‌స్టేషన్ అవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు నిర్వాహకులు ఆన్‌లైన్, స్థానిక పోలీస్‌స్టేసన్ ద్వార వివరాలు పొందుపరచి సమాచారం అందించాలన్నారు. వివరాలను నమోదు చేసుకోవడం ద్వార భద్రత, బందోబస్తును ఏర్పాటు చేయాడాని పోలీస్‌లకు సులువుగా ఉంటుందని అయన తెలిపారు. మండపం ఏర్పాటు చేసే సమయంలో నాణ్యమైన విద్యుత్‌వైర్లను ఉపయోగించడం ద్వార షార్టుసర్క్యూట్ జరగకుండా చుడవచ్చు అన్నారు. పోలీస్ అధికారులు మండపంకు వచ్చిన సమయంలో బుక్‌లో సంతకం తీసుకోవాలి. మండపాలలో డిజేలు ఏర్పాటుచేయరాదని, రాత్రి 10గంటల తర్వత లౌడు స్పీకర్లను నిలిపివేయలన్నారు. నిర్వాహకులు తమ ఫోన్‌నంబర్లను మండపాల దగ్గర ఉంచడంతోపాటు పోలీస్ అధికారుల నంబర్లను కూడా అక్కడ ఏర్పాటు చేయడం, ప్రతిరోజు మండపాల దగ్గర ఇద్దరు వ్యక్తులు 24గంటలు అక్కడే ఉండే విధంగా చూసుకోవాలన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :** లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో స్టార్స్ అధ్యక్షుడు లయన్ గుండు నారాయణ మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని 22వ వార్డు రతన్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కూర్చీలు, టెబుళ్ళు, తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ సరితా యాదగిరియాదవ్ దంపతులు దాతగుండు నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల సౌకర్యర్థం కావాల్సిన ఫర్నిచర్‌ను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికిదాతలు ముందుకు రావడం అభినందనీయమని, కొనియడారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ రమేష్, ఉపాధ్యక్షుడు నడికూడా యాదగిరియాదవ్, సెక్రటరీ రామచందర్, ట్రెసరరీ ఆశోక్, మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

# జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి దక్కిన జాతీయ అవార్డు

### మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ప్లాన్ ఇండియా ఇంపాక్ట్ అవార్డు-2024 దక్కినట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ఏ.ఎం.రాజారెడ్డి తెలిపారు. బాలల హక్కుల చట్టాల అమలుకు జిల్లా కమిటీ విశేష కృషి చేయటంతోనే ఆ ఫలితంగ జాతీయ స్థాయిలో అవార్డు దక్కిందని ఆయన అన్నారు. బాలల సంరక్షణ ధ్యేయంగా జిల్లా చైల్డ్ కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో ఆయన పేర్కొంటూ తెలంగాణ రాష్ట్రంలోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు జాతీయ స్థాయి అవార్డు రావటం పట్ల చైర్‌పర్సన్‌తో పాటు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగ జిల్లా చైర్‌పర్సన్ ఏ.ఎం.రాజారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా బాలల హక్కుల చట్టాల అమలుకు కృషి చేస్తున్నందున జిల్లా కమిటీ కృషిని గుర్తించి జాతీయ స్థాయిలో మొదటి రన్నర్ ఆఫ్‌గా ప్లాన్ ఇండియా ఇంపాక్ట్ -2024 అవార్డును ప్రకటించటం జరిగిందన్నారు. బాలల పునరావాసం, బాలలను రిస్కూ ప్రమాదాల నుంచి రక్షించటం, కాపాడటం, వారిని సంరక్షించటం, కోసం జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కృషి చేస్తువస్తుందన్నారు. బాలల చట్టాల అమలుకు ఎంతో కృషి చేయటం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాల్టీల్లోనూ బాలల హక్కులు, చట్టాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలో అవార్డులను ప్రకటించటం తెలం గాణ రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అవార్డు దక్కటం సంతోషంగ ఉందని చైర్‌పర్సన్ రాజారెడ్డి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అవార్డుతో పాటు ట్రోఫీసర్టిఫికెట్ అందజేసేందుకు పిఐఏ బృందం త్వరలోనే విచ్చేస్తున్నట్లు సమాచారం అందించటం జరిగిందని వారుఅన్నారు. ఈ సందర్భంగ జిల్లాకు జాతీయ స్థాయి అవార్డు రావ టంపట్ల చైర్‌పర్సన్‌తో పాటుజిల్లా కమిటీ సభ్యులు బిఎన్. రాం మోహన్, నాగజయశ్రీ, ఎం.అర్చన, పి.జయశీల హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేదలకు కొండంత అండ కళ్యాణలక్ష్మి

**బొంరాస్‌పేట్, జూన్3, ప్రభావార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట, తుంకిమెట్ల, చౌదర్‌పల్లి తదితర గ్రామాలకు చెందిన లబ్దిదారులకుకళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కాంగ్రేస్‌పార్టీ నాయకుల చెతులమీదుగా లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వార నిరుపేద కుటుంబాలమహిళాలకు పెళ్లికానుకగా తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహయం చేయడంతో వారికి కొండంతఅండ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ, బొంరాస్‌పేట్ పాల్గోన్నారు.

## గణేశ్ ఉత్సవ సమితి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా చంద్రకాంత్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిఘట్‌కేసర్‌మున్సిపాలిటీ కన్వీనర్‌గా అంకంచంద్రకాంత్ యాదవ్, కోకన్వీనర్‌గా డి.శివదీప్, అసెంబ్లీ కోకన్వీనర్‌గా జెఎస్‌ఆర్ భాను యాదవ్‌లు నియమితులయ్యారు. ఈమేరకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ చేతుల మీదుగా వారు నియామక పత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై ఆయన పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు వైకుంఠం, సెంట్రల్ కమిటీ సభ్యులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సహ ఇంచార్జ్ నాయిని బుచ్చిరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ గుండ్ల రామతీర్థ, పోలగోని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో శ్రద్ధ వహించి పరిశుభ్రత పనులు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు, పంప్ ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్లకు ప్రజాప్రతినిధులు, అధికారులు రెయిన్‌కోట్స్, ఆప్రాన్‌లను పంపిణీ చేశారు.

## శిధిలావస్థకు చేరిన పాఠశాల

### సందర్శించిన మండల విద్యాధికారి



రాంపూర్ ప్రాథమిక పాఠశాలను నెర్రలు బారడంతో గదిని పరిశీలిస్తున్న మండల విద్యాధికారి చంద్రప్ప,

**కోట్‌పల్లి, సెప్టెంబరు 03, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాల శిథిలా వ్యవస్థకు చేరిగత రెండురోజుల నుంచి కురుస్తున్న భారీవర్షానికిపూర్తిగా నెర్రలు పారింది. దింతో మంగళవారంనాడు మండల విద్యాది. కారి చంద్రప్ప పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పాఠశాలగదిలో ఎవరూ కూడా కూర్చోకుడదన్నారు. ఉన్నత అధికారుల మేరకు గదిని మరమ్మత్తులు చేసెందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి

**కడ్తాల్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గ్రామంలో భారీ వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామం మొత్తం బ్లీచింగ్‌పౌడర్ చల్లిన గ్రామ పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఐటీ ఉద్యోగి మృతి కేసులో నలుగురు రిమాండ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనుమానాస్పద మృతి కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎష్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ సంస్థ మేనేజర్ మంద శ్రీకాంత్ ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు పక్కన గోకార్టింగ్ దగ్గర పర్వ్ ఫామ్‌హౌస్‌లో తన తోటి ఉద్యోగులకు తన పుట్టినరోజు సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం 6:30 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఏలాంటి అనుమతి లేకుండా మద్యం తాగి పార్టీ చేసుకున్నారు. విందులో ఐటీ ఉద్యోగులు 13 మంది అమ్మాయిలు, ఏడుగురు అబ్బాయిలు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. వీరిలో గచ్చిబౌలికిచెందిన మీదిమాలే రంజిత్‌రెడ్డి (26), యూసుఫ్‌గూడకు చెందిన లోకిని సాయికుమార్‌అలియాస్‌సాయినిఖిల్ (23) కలిసి విందు వేడుకలలో హైదరాబాద్ కుచెందినఉద్యోగి గజాబింకల్ అజయ్‌తేజ(24)ను ఈతకొలనులోకి బలవం తంగా ఎత్తుకెళ్లి వేశారు. అజయ్‌తేజకుఈత రాకపోవడంతో నీటిలో మునిగి ఊపి రాడక మృతిచెందాడు. ఈమేరకుమృతునిమేనమామకిషోర్‌కుమార్ ఇచ్చినఫిర్యాదుతో బాగ్ లింగంపల్లికి చెందిన విందు నిర్వహకుడు మేనేజర్ శ్రీకాంత్ (36) తో పాటు ఫాంహౌస్ యాజమాని మేడిపల్లికి చెందిన వెంకటేశ్‌లపై కేసు నమోదు చేయగా నిందితులనుఅరెస్ట్‌చేసి మంగళవారం కోర్టుకు రిమాండ్‌చేసినట్లు సీఐసైదులు తెలిపారు.

## గురుకుల్ విద్యాసంస్థను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గురుకుల్‌కు పూర్వవైభవం తీసుకువచ్చే ందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థలో గురు కుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్వర్గీయ పండిత్ బన్సీలాల్‌వ్యాస్‌జీ 68వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచి యజ్ఞమందిరంలో అఖండ గాయత్రీ యజ్ఞ ం నిర్వహించగా సోమవారం ఉదయం పూర్ణా హుతితో ముగిసింది. అనంతరం అధ్యాపకులు, నాయకులు, పూర్వ విద్యార్థులు సంతాపసభలో పాల్గొని బన్సీలాల్‌వ్యాస్‌జీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ బంసీలాల్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతూ గురుకుల్ అభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గురుకుల్‌కు ఖానామెట్, ఇజ్జత్‌నగర్‌లో 627 ఎకరాల భూమి ఉండేదని అక్కడ పండించిన పంటతో ఘట్‌కేసర్‌లో వ్యాస్‌జీ విద్యాసంస్థ నడిపేవారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారు

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 03) :** సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది సేవలు అందించేందుకు నింతరం అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ రకాల వ్యాధుల వలన అడ్మిట్ అయిన ఇన్‌పేషెంట్ల ఆయన పరామర్శించారు. పేషెంట్లతో ఆయన మాట్లాడి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

షాద్‌నగర్ సూపరింటెండ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్ల దరికీ అవసరమైన రక్త పరీక్షలన్నీ చేయించాలని, వారికి సరైన మందులు అందజేయాలని ఆదేశించారు. డివిజన్‌లో మొత్తం ఇప్పటి వరకు 9 డెంగ్యూ కేసులు నమోదుఅయ్యాయని, ఇందులో ఎనమిది మందికి స్వాంతన చేకూరిందని, సత్య నారాయణ అనే మరొకరికి మాత్రం హైదరాబాద్‌కు రెఫర్ చేసినట్లు సిబ్బంది వివరించారు. ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ మరియు చికెన్‌గునియా వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరీక్షల నిమిత్తము కావా ల్సిన ల్యాబ్ కిట్లు అందుబాటులో లేకపోతే, అండెంట్ పెట్టండి వెంటనే సరఫరా చేస్తామని డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూపరింటెండెంట్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటైన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో ఈగలు, దోమల వలన వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా (బోదకాల వ్యాధి), చికెన్ గునియా, టైఫా యిడ్, వాంతులు, విరేచనాలు, గ్యాస్ట్రో మరియు కలరా ఇంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ విజయ లక్ష్మీ, షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె. శ్రీనివాస్, డీఎంహెచ్‌వోసిసి సురేష్, ఎంపీ హెచ్‌వో శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**కడ్తాల్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి. శేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్టు ఛైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 80 రోజుల హుండీ లెక్కింపులో భాగంగా రూ. 15,40,206 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

### దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకొని పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వాహనకు సంబందించిన ఆన్‌లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వాహణ మరియు మండపంనకు సంబందిచిన సమాచారం కొరకు మాత్రమె రూపొందించిందని ఈ సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీస్ అధికారులకు సులువుగా ఉంటుందని, ఎలాంటి రుసుము లేదని అన్నారు. గణేష్ మండప నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేసేముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలు రోడ్డుమీద ఏర్పాటు చేయకుడదని, ప్రతి మండపం దగ్గర నిర్వాహకులు ఫాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని ఫోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే మండప నిర్వాహకులే పూర్తి భాద్యత వహించ లన్నారు. వినాయక చవితి నుంచి నిమర్జనం వరకు పూర్తి భాద్యత నిర్వాహకులు తీసుకోవాలన్నారు. మండపాల్లో ఏదైన అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షనమే డయల్ 100కు గాని లేదా స్థానిక ఫోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహారిస్తామని తెలి పారు, ఈ కార్యమ్రంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవ కమిటి సబ్యులు, యువజన సంఘం సభ్యులు, పొలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# వీరమోని చెరువు నీటి ప్రవాహ అడ్డంకిపై ఎమ్మెల్యే ఆగ్రహం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 03) :** ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామ శివారులోని వీరమోని చెరువు (కానుగ చెరువు) నీటిప్రవాహ అడ్డంకితీరుపట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పురాతన నీటి సహజ వన రులకు అంతరాయంకల్పించడం సబబు కాదని ఎమ్మెల్యే శంకర్ హితవు పలికారు. మీడియాలో వీరమోని చెరువు నీటి ప్రవాహ అడ్డంకిపై వచ్చిన కథనానికిఎమ్మెల్యే స్పందించారు.

మంగళవారం లింగా రెడ్డిగూడెం సమీపంలోని వీరమోని చెరువు నీటి ప్రవాహ కల్వర్టును సందర్శించారు. స్థానికులను అడిగివిషయం తెలుసుకున్నారు. సహజ సిద్ధంగా ఉన్ననీటి వనరులకు ఎవ్వరు అంతరాయం కల్పించకూడదని పేర్కొన్నారు. నరసింహారావు అనే వ్యక్తి ఈ నీరు బయటకు వెళకుండా చుట్టూ ప్రహరీగోడ నిర్మించడం సరి కాదని, దీనిపై అధికారులు కలగజేసుకోవాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ, ఇరిగేషన్‌అధికారులు వెంటనేఈ వ్యవ హారంపై పరిశీలన జరిపి నీటి వనరులను కాపా డాలని కోరారు. ప్రభుత్వం కూడా నీటివనరు లను కాపాడేందుకు పెద్దపీఠ వేస్తుందని, హైడ్రాతో రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ ఈ ఆక్రమణలు జరిగినా, ఏం జరిగినా మంచి ప్రణాళికలను రూపొందిం చిందని తెలిపారు.



నీటిపారుదల వివరాలు తెలుసుకుంటున్న శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్

## గ్రామాలను శుభ్రంగా ఉంచండి

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 03, (ప్రభాత వార్త):** గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్య పనులు చేపట్టి పరిశుబ్రంగ ఉంచాలని ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, పెద్ద ఎల్కిచర్ల, గాలిగూడ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపదుతున్న పారిశుద్య పనులను ఆయన పరిశీలించిపలు సూచనలు చేశారు. అలాగె గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలను తనిఖి చేసి రికార్డులనుపరిశీలించారు. విద్యార్థులకునాణ్యమైన బోజనాన్ని అందించి మంచివిద్యా బుద్దులు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. వాటర్ ట్యాంకులను శుబ్రపరిచి బ్లిచింగ్ పౌడర్ వేయా లని పంచాయితీకార్యదర్శులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేఓజి, పంచాయితీ కార్యదర్శులు సౌజన్య, శ్రావన్ కుమార్, ఫషి పాల్గొన్నారు.